జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 27-6-2025 పేజీలు : 6

**కరీంనగర్ క్రైం, జూన్ 26:**
వాహనదారులు పారా హుషార్.... సిగ్నల్ జంపింగ్, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ రైడింగ్, ఓవర్ స్పీడ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనల నుంచి వాహనదారులు ఇక నుంచి తప్పించుకోలేరు. ఇక నుంచి రోడ్డుపైకి వెళ్లే ప్రతివాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాల్సిందే. లేదంటే జేబులు ఖాళీ అవుతాయి. నగరంలో శుక్రవారం నుంచి వాహనాల క్రమబద్ధీకరణను ఆటోమేటెడ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టిమ్ ద్వారా నియంత్రించనున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు బుధవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ కరీంనగర్ బైపాస్‌రోడ్ వద్ద తీగలవంతెన సమీపంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించారు. సీసీటీవీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో వాటి కనెక్టివిటీ, వాటి పనితీరును పర్యవేక్షించారు. కంట్రోల్‌రూం నుంచి ఆధునిక పద్ధతిలో ట్రాఫిక్‌ను నియంత్రించవచ్చు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడవచ్చు. నగరంలో ఇప్పటికే కమాండ్ కంట్రోల్ సిస్టంలో భాగంగా ఎంపిక చేసిన కూడళ్లలో కెమెరాలు, స్పీకర్లు, స్క్రీన్లు ఏర్పాటు చేశారు. నగరంలోని నాలుగు కూడళ్లలో ఆటోమేటెడ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టిమ్ ఏర్పాటు చేశారు. ఈ నాలుగు కూడళ్ళలో ఏర్పాటు చేసిన 85రెడ్‌లైట్ వాయిలేషన్ (ఆర్ఎల్‌వీఎల్) కెమెరాలు సిగ్నల్ జంపింగ్ చేసిన వాహనాలను గుర్తించి కమాండ్ కంట్రోల్‌రూంకు సమాచారంతోపాటు, ఫొటోను పంపిస్తుంది. కమాండ్ కంట్రోల్ కేంద్రంలోని డాటా ఆధారంగా సంబంధిత వాహనదారుడికి చలాన్ రూపంలో జరిమానా సందేశం వెళు తుంది. నగరంలోని 24 కూడళ్లలో ఏర్పాటు చేసిన 174 ఆటోమేటిక్ నంబర్‌ప్లేట్ రికగ్నైజ్‌డ్ (ఏఎన్‌పీఆర్) సీసీ కెమెరాలతో నిబంధనలు ఉల్లంఘించినా లేదా ఏదైనా ప్రమాదం, చోరీకి సంబంధించిన ఘటనలో వాహనం నంబర్, చిరునామా గుర్తించేందుకు ఈ కెమెరాలు పనిచేస్తాయి.




# ఇక 'గీత' దాటితే 'వాత'నే..

- సీసీటీవీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ - ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి నిర్వహణ
- 27 నుంచి అమల్లోకి.. - నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలకు ఆటోమెటిక్ చలాన్ల జారీ - నగరంలో 769 సీసీకెమెరాలు కమాండ్‌కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం

# అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తే కఠిన చర్యలు

### బాధ్యులపై క్రిమినల్ కేసులు- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, జూన్ 26, (ప్రజాజ్యోతి):**
నిషేధిత జాబితాలోని సర్వే నెంబర్లలో గల భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, బాధ్యులపైన అధికారులపై కేసులు నమోదు చేయిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, తహసిల్దార్లు, మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే రిజిస్ట్రేషన్లు జరపాలని ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుండి పంపించిన ప్రతి నిషేధిత జాబితా



సర్వే నెంబర్లను క్రోడీకరించి సమగ్ర జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

మిగతా 5లో...

### కేజీ వీల్స్ తో ట్రాక్టర్లు
# రోడ్లపై తిప్పవద్దు

**కేజీ వీల్స్ వాహనం వినియోగిస్తే**

**మొదటిసారి 5 వేలు, 2వ సారి 10 వేలు**

**3వ సారి 20 వేల రూపాయల జరిమానా**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూన్- 26:**
రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేదించామని, ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా 4లో...

## కమాజీ సర్పంచ్ తండ్రి మృతి...పలువురు నాయకుల పరామర్శ

రామగిరి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :రామగిరి మండలం రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తండ్రి కొండు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆర్జీ-3 ఏఐటీయూసీ సెక్రటరీ ఏం. ఆర్.సీ రెడ్డి, ఓసీపీ-2 హెడ్ ఓవర్ మెన్ బత్తుల రమేష్, స్థానిక నాయకులు వేముల రాజు, రాంనగర్ కుమ్మరి ఓదేలు, అమరగొండ శ్రీనివాస్, ఆకుల రమేష్ తదితరులు కరీంనగర్ లో వారి కుటుంబాన్ని పరామర్శించారు.



## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల చేదోడు



రామగిరి, జూన్ 26 (ప్రజాజ్యోతి) : మండలంలోని లద్నాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మల్లంపల్లి రాయమల్లు, కటికలపెల్లి సారక్క కుటుంబాలకు తగిన సాంత్వన కల్పించే క్రమంలో, రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు 50 కిలోల చొప్పున బియ్యాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు గురువారం అందజేశారు. పేద ప్రజల పట్ల మానవతా దృక్పథంతో స్పందించిన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. జిల్లా సీనియర్ నాయకులు వనం రామచందర్ రావు, రామగిరి మండల అధ్యక్షుడు రొడ్డ బాపు, గ్రామ శాఖ అధ్యక్షుడు తోగరి చంద్రయ్య, యూత్ అధ్యక్షుడు అద్దూరి శ్రీకాంత్ నాయకులు అద్దూరి ప్రవీణ్, పోట్ల శ్రీనివాస్, వేముల సత్యం, కరుపాక సదానందం, ఈరాగోణి రాజు, రామిండ్ల మనోహర్, రామిండ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందానికి అభినందనలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూన్ - 26: క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముత్తారం మండలానికి చెందిన నెలలు నిండిన ఒక గర్భిణీ మహిళ పురుటి నొప్పులతో మంథని ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లడం జరిగింది, అక్కడ ప్లేటిలెట్స్ చాలా తక్కువగా ఉండడము తో అక్కడి నుండి పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రికి పంపడం జరిగింది. సదరు మహిళ జూన్ 25న రాత్రి 11.30 మాతా శిశు ఆసుపత్రి, పెద్దపల్లి లో అడ్మిట్ అయ్యారని తెలిపారు. పేషెంట్ కు రొటీన్ బ్లడ్ టెస్టు చేసినప్పుడు ప్లేటిలెట్స్ కౌంట్ చాలా తక్కువగా 58,000 వున్నాయని, ఈ ప్లేటిలెట్స్ సాధారణ కౌంట్ 1.5 లక్షల నుండి 4.5 లక్షల వరకు ఉండాలి. ఈ పేషెంట్ ను డా. అనసూయ సమగ్రంగా పరిశీలించి ప్లేటిలెట్స్ తక్కువగా ఉండడం వల్ల కలిగే రిస్క్ ల గురుంచి కౌన్సిలింగ్ నిర్వహించి జూన్ 26న ఉదయం 7 గంటల 15 నిమిషాలకు శస్త్ర చికిత్స నిర్వహించి డెలివరీ చేయడము జరిగిందని , తల్లి, బిడ్డ ఇద్దరు సురక్షితంగా వున్నారని తెలిపారు. పేషెంటుకు ప్లేటిలెట్స్ ఎక్కించడం జరిగింది. ఇంత క్లిష్ట మైన సర్జరీ ని విజయవంతంగా నిర్వహించిన వైద్యుల బృందం డా. అనసూయ, డా. రామం, మెడికల్ సూపరింటెండెంట్ డా. శ్రీధర్ థియేటర్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలను పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని, డెలివరీ కోసం వచ్చిన పేషెంట్ కు అడ్మిషన్ నుంచి నాణ్యమైన వైద్యం, ఆహ్లాదకరమైన వాతావరణం, కావలిసిన మందులు, అవసరమైన అన్ని రకాల పరీక్షలు, వీటితో పాటు అదనంగా టిఫ్ఫా స్కాన్ సేవలు, 2 డి ఎకో సేవలు , నవ జాత శిశు ప్రత్యేక సేవలు పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, పెద్దపల్లి జిల్లా ప్రజలు ఈ సేవలు వినియోగించు కోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలి

**-నగరంలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన 2కె రన్**

**-కరీంనగర్‌లో పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం**




కరీంనగర్ క్రైం,జూన్ 26,ప్రజాజ్యోతి: మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కరీంనగర్‌లోపోలీస్‌కమీషనర్‌గౌస్‌ఆలంఅన్నారు,గురువారం.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆధ్వర్యంలో 2కె రన్ అవగాహనా ర్యాలీని నిర్వహించారు,ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించారు,ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జూన్ 20,నుండి జూన్ 26,వరకు అవగాహన వారం నిర్వహిస్తు కరీంనగర్ కమిషనరేట్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన ప్రచారం కార్యక్రమాలను చేపట్టామన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ నుండి ప్రారంభమై, ప్రతిమ మల్టీప్లెక్స్ జంక్షన్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసిందన్నారు,అనంతరం మాదకద్రవ్యాల అక్రమ రవాణా దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులై,డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలంతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు,అధికారులంతా ప్రతిజ్ఞ చేసారు. ఈ ర్యాలీలో మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్,ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రూరల్ ఏసీపీ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్వీన్, ఏసీపీలు వెంకటస్వామి (టౌన్), విజయ్ కుమార్ (సీసీఆర్బీ), ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండండిక్ష్య సాధనపై దృష్టి పెట్టండి

**- విద్యార్థులకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సందేశం**

**- యువత ఆదర్శంగా నిలవాలి**




రామగిరి, జూన్ 26 (ప్రజాజ్యోతి): "క్షణిక ఆనందం కోసం జీవితాన్ని పణంగా పెట్టకండి... మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా, మీ భవిష్యత్తును పరిరక్షించుకోండి" అంటూ యువతకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సందేశాన్ని ఇచ్చారు. జూన్ 26న "అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం" సందర్భంగా రామగుండం కమిషనరేట్‌లో మత్తు పదార్థాల నిర్మూలన వారోత్సవాల భాగంగా, పెద్దపల్లి జోన్ జోన్‌లోని రామగిరి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జెఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ "నేటి యువత తక్కువలో ఎక్కువ సాధించాలన్న ఆకాంక్షలో తార్కికత కోల్పోతున్నారనీ, కొందరు దుర్మార్గులు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను అగ్రశ్రేణి విద్యాసంస్థల విద్యార్థులపై లక్ష్యంగా పెట్టి, వారి జీవితాలను బానిసత్వంలోకి నెట్టి వేస్తున్నారు. ఈ జాలంలో పడితే, మీ స్వప్నాలు నశించి100% జీవిత లక్ష్యం తుడిచిపెట్టుకుపోతుందనీ హితవు పలికారు. ప్రతి యువకుడు సమాజంలో ఒక మార్గదర్శకుడిగా ఉండాలని పిలుపునిచ్చారు. మీరు అనుసరిస్తే, భవిష్యత్ తరాలు అదే దారి తొక్కుతాయి. మీ ప్రవర్తనే సమాజానికి ప్రతిబింబం. మీరు మంచిగా ఆలోచిస్తే, మంచి సమాజం సృష్టించవచ్చు అని హితవు పలికారు. ఇక మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, రవాణాపై గట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మీ పరిసరాల్లో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ వినియోగం గానీ, విక్రయం గానీ కనిపిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మత్తు పదార్థాల వ్యతిరేకంగా ప్రమాణం చేయించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ అవగాహన వాల్ పోస్టర్లను కమిషనర్ ఆవిష్కరించారు. మనమంతా కలిసి గంజాయి రహిత సమాజంగా మారుద్దాం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంథని సీఐ రాజు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగిరి ఎస్సై శ్రీనివాస్, ఎస్సై దివ్య, మంథని ఎస్సై రమేష్, ముత్తారం ఎస్సై సురేష్, నార్కోటిక్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, జెఎన్‌టీయూ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.విష్ణువర్ధన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తిప్పరాజు రమేష్



సుల్తానాబాద్ జూన్ 26 (ప్రజా జ్యోతి): సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా వనపర్తి జిల్లా మీర్ పేట్ నుండి వచ్చిన తిప్పరాజు రమేష్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. మేనేజర్ సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందించి సంతకాలు సేకరించారు. గతంలో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన మమ్మద్ నియాజ్ బదిలీపై వెళ్లడంతో మీర్ పేట్ నుండి వచ్చిన రమేష్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ, గతంలో మీరు పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి పదోన్నతి పై సుల్తానాబాద్ మున్సిపల్ లో కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మున్సిపల్ ప్రత్యేక అధికారిని అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ల సహకారంతో మున్సిపల్ లోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ కు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# కేజీ వీల్స్ తో ట్రాక్టర్లు రోడ్లపై తిప్పదద్దు

**కేజీ వీల్స్ వాహనం వినియోగిస్తే మొదటిసారి 5 వేలు, 2వ సారి 10 వేలు,**

**3వ సారి 20 వేల రూపాయల జరిమానా : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూన్- 26:** రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేదించామని, ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికిన వారికి 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని, దీనిపై సంబంధిత మండలాల తహసీల్దార్,ఎంపీడీవో, ఎం ఏ ఓ, ఎస్ .హెచ్ .ఓ. అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్లపైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు



నమోదు చేయాలని, కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**-గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్**

**గోదావరిఖని , జూన్ 26(ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోదావరిఖని 1టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ సెకండ్ హోట్ హై స్కూల్ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో జరిగిన కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.గంజాయి,డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు.అనంతరం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రమాణం చేశారు.స్థానిక ప్రధాన చౌరస్తాలో విద్యార్థులతో మానవహారం నిర్మించారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీగా ప్రకటించిందన్నారు.మాదకద్రవ్యాల వినియోగం,నియంత్రణ వారోత్సవాలలో భాగంగా అన్ని వర్గాల ప్రజలకు,విద్యార్థులకు,యువతకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు దూరంగా



ఉండాలని సూచించారు.డ్రగ్స్,గంజాయి కి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.ఐ యామ్ యాంటీ డ్రగ్ సోల్జర్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్ భూమేష్,ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**-యాంటీ డ్రగ్ డే లో భాగంగా విద్యార్థులతో పట్టణ కేంద్రంలో అవగాహన ర్యాలీ- సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్**

**సుల్తానాబాద్,జూన్26( ప్రజా జ్యోతి ) :** యువత డ్రగ్స్ కు బానిసలై తమ విలువైన జీవితాన్ని కోల్పోవద్దని డ్రగ్స్ సహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం ఆంటీ డ్రగ్స్ డే లో భాగంగా విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, చక్కటి విద్యా భ్యాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గంజాయి రహిత సమాజం మనందరిబాధ్యత అని డ్రగ్స్‌కి నో చెప్పండి ఆరోగ్యమే అసలైన సంపద వంటి ప్లకార్డ్స్, నినాదాలు చేశారు.డ్రగ్స్,గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి డ్రగ్స్,గంజాయి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలు,యువతకు పిలుపునిచ్చారు. డ్రగ్స్ ను వినియోగించి సమాజానికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగంతో మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతింటాయని రాను రాను ఆరోగ్యం



క్షీణిస్తుందని వివరించారు. డ్రగ్స్ వినియోగంతో శారీరకంగానే కాకుండా మానసిక ఇబ్బందులు, సామాజిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించిన విక్రయించిన తరలించిన తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత సమాజంతో మన రాష్ట్రం అలాగే దేశం ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు యువత డ్రగ్స్ కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులు కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్సై వేణుగోపాల్, పిఎస్ఐ మధుకర్ పోలీస్ సిబ్బందితోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రామగుండంలో గుండాయిజం

**కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం**

**వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి**

**బిజెపి గెలుపు తథ్యం**



**గోదావరిఖని , జూన్ 26(ప్రజా జ్యోతి) :** రామగుండంలో రౌడీయిజం,గుండాయిజం రాజ్యమేలుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆరోపించారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రశ్నించే వారిపై దాడులు చేస్తున్నారని,కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో కూల్చివేతల పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై చూపడం లేదని ఆక్షేపించారు.కూల్చివేతల్లో వ్యాపారాలను కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలు అంటేనే భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు.ఓడిపోతామని భయంతో అధికార పార్టీ స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి జాప్యం చేస్తుందని విమర్శించారు.ప్రజల్లో ఆ పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకత ఏర్పడిందన్నారు.స్థానిక సంస్థలలో పాలకవర్గం లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని వాపోయారు.ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇటీవల హైకోర్టు కూడా మొట్టికాయలు వేసిందని,సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్లు గుర్తు చేశారు.ఎన్నికలు ఎప్పుడొచ్చినా తమ పార్టీ సిద్ధమని,గెలుపు ఖాయమన్నారు.పెద్దపల్లి జిల్లాలోని 3మున్సిపాల్టీలు,ఒక కార్పొరేషన్ పై జెండా ఎగురవేయడం తథ్యమని సంజీవరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు ఎమ్మెల్యేల కింద పనిచేస్తున్నాయని, నామమాత్రంగానే అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు.విలేఖరుల ఈ సమావేశంలో నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్,కందుల సంధ్యారాణి,కోమల్ల మహేష్,భగవాన్ రెడ్డి,అమరగాని ప్రదీప్,మూకిరి రాజు,గుండబోయిన భూమయ్య,మచ్చ విశ్వాస్,అపర్ణ,శశి కుమార్,మిట్టపల్లి సతీష్,సిరివెరి అంజి,నర్సయ్య,అందె రాజ్ కుమార్,కొండపర్తి సంజీవ్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రెండు గొర్రెలు మృతి

**బాధితులను ఆదుకోవాలంటున్న గ్రామస్తులు**

**చిగురుమామిడి జూన్ 26(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పెద్ది నాగరాజు,పెద్ది అనిల్ అనే గొర్రెలు గురువారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి విద్యుత్ ఘాతంతో మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు రోధిస్తూ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పొలంలో మేస్తుండగా కరెంటు ట్రాన్స్ఫార్మర్ కొంచెం దూరంలో ఉండగానే కరెంట్ షాక్ తో మృతి చెందినట్లు తెలిపారు.దాదాపు 30వేల రూపాయల విలువ చేసేగొర్రెలను కోల్పోయామని రోదిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.బాధితులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ని కలిసిన గంగపుత్రులు

**పలు సమస్యలకై ఎమ్మెల్యే కి వినతి సమర్పన**



**జగిత్యాల్ టౌన్,జూన్ 26, (ప్రజాజ్యోతి)**

గురువారం రోజున స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసి జగిత్యాల పట్టణంలో నూతనంగా సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తయినందువలన దానిని వినియోగంలోకి తీసుకురావాలని వినతి పత్రాన్ని సమర్పించిన గంగపుత్రులు అలాగే ప్రభుత్వ సూచనల మేరకు ఇందిరమ్మ ఇల్లు బిస్మిట్ లెవెల్ పూర్తి చేశారు కానీ దాన్ని రిజెక్ట్ చేసినందువలన ఎమ్మెల్యే కి సమస్య తెలిపి బెస్మిట్ లెవెల్ పూర్తి చేసిన వారికి సాంక్షన్ ఇప్పించాలి అని ఎమ్మెల్యే కి తమ సమస్యల గోడు విన్నవించుకున్నారు. వీటిపై సర్వే చేసి వారికి అర్హులైన వారికి ఇవ్వాలి అని ఎమ్మెల్యే కి విన్నవిచ్చుకున్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్ముల అంజయ్య, మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా మాజీ డైరెక్టర్ జుంబర్తి శంకర్, కట్లకుంట శంకర్ ఆరుముల దేవేందర్, బింగి రాజేశం చిట్యాల నారాయణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేడ్ వన్ గ్రేడ్ 2 సూపర్వైజర్స్ జిల్లా యూనియన్ కమిటీ నియామకం

**జగిత్యాల టౌన్,జూన్ 26, (ప్రజాజ్యోతి)**



జగిత్యాల జిల్లాలోని ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ గ్రేడ్ వన్ గ్రేడ్ 2 సూపర్వైజర్స్ జగిత్యాల జిల్లా యూనియన్ కమిటీ నియామకం కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ జిల్లా కమిటీ నియామకంలో అధ్యక్షురాలు మమత , ఉపాధ్యక్షురాలు శైలజ, కార్యదర్శి రాజశ్రీ, సంయుక్త కార్యదర్శి రాధిక, కోశాధికారి పవిత్ర, ప్రోగ్రాం ఆర్గనైజర్స్ లత, ఉమా, సహాయ కోశాధికారి భాగ్యలక్ష్మి, ఈసీ మెంబర్స్ సుధారాణి, కుసుమ, షమీం సుల్తానా , స్వరూపారాణి, ప్రతిభ లను జగిత్యాల జిల్లా యూనియన్ మెంబర్స్ గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా అసోసియేషన్ సభ్యులు డి డబ్ల్యూ ఓ ,పి డి బి. నరేష్ ను కలిచారు. అనంతరం డి డబ్ల్యూ ఓ నరేష్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లోని అన్ని మండలాల గ్రేడ్ వన్ గ్రేడ్ 2 సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితునికి 6 నెలల జైలు శిక్ష,200 రూపాయల జరిమాన

**జగిత్యాల టౌన్,జూన్ 26, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ ప్రాంతానికి చెందిన బాధితురాలు బొమ్మ గంగరాజు తేదీ 2018 అక్టోబర్ 30 మధ్యాహ్నం 2 గంటల సమయంలో బందువుల ఇంట్లో జరిగిన ఒక కార్యక్రమానికి వెళ్ళి సుమారు మధ్యాహ్నం 4 గంటల సమయంలో తిరిగి వచ్చినప్పుడు తమ ఇంటి తాళాలు పగలగొట్టబడ్డాయని గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి విలువైన ఆభరణాలు, వస్తువులు మొబైల్ ఫోన్ దొంగిలించారు అని గమనించి జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు దొంగతనం చేసిన వ్యక్తి ఎండీ.అక్తర్ 39వయసు, టి ఆర్ నగర్ అనే వ్యక్తి ని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరిచారు. కోర్టులో నిందితుడు నేరం అంగీకరించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష,200 రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి శ్రీనిజ కొహిర్కర్ అడ్ల్. జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జగిత్యాల తీర్పునిచ్చారు. ఈ కేసులో కోర్టు హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ రావు, అసిస్టంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ ని ఎస్పి అశోక్ కుమార్ అభినందించారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తే కఠిన చర్యలు

**బాధ్యులపై క్రిమినల్ కేసులు- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, జూన్ 26, (ప్రజాజ్యోతి):**

నిషేధిత జాబితాలోని సర్వే నెంబర్లలో గల భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, బాధ్యులపైన అధికారులపై కేసులు నమోదు చేయిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, తహసిల్దార్లు, మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే రిజిస్ట్రేషన్లు జరపాలని ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుండి పంపించిన ప్రతి నిషేధిత జాబితా సర్వే నెంబర్లను క్రోడీకరించి సమగ్ర జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో ఈ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.నిషేధిత జాబితాలో ఉన్న భూములు, ప్రభుత్వ స్థలాలు రిజిస్ట్రేషన్ చేయడం వల్ల కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.క్షేత్రస్థాయిలో సందర్శించి విచారించిన తర్వాతే గ్రామాల్లో ఇండ్లను, భూములను మ్యూటేషన్ చేయాలని ఆదేశించారు. ఉన్న స్థలం కంటే ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేయడం, తప్పుడు ధృవీకరణ పత్రాలు పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేస్తే చర్యలు తప్పవని అన్నారు. గిఫ్ట్ మ్యుటేషన్ చేసినప్పుడు కుటుంబ సభ్యుల అందరి సమ్మతి తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కరీంనగర్ చుట్టుపక్కల ఉన్న గ్రామాల పరిధిలో రిజిస్ట్రేషన్ల పట్ల జాగ్రత్తతో వ్యవహరించాలని, తప్పుడు రిజిస్ట్రేషన్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఇష్టం వచ్చిన రీతిలో పంచాయతీ సెక్రటరీలు నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నెంబర్లు కేటాయిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భూభారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రెండు రోజుల్లోగా ఆన్లైన్ పూర్తి చేయాలని తెలిపారు. దరఖాస్తు క్లోజ్ చేస్తే సంబంధిత అర్జీదారుకు సవివరమైన సమాచారం ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇంటికి ఇసుక సరఫరాకు సంబంధించి టోకెన్ జారీలో తేదీ, సమయం ఖచ్చితంగా తెలియజేయాలని సూచించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ సమయంలో ఖచ్చితంగా లింక్ డాక్యుమెంట్లను, హద్దులను పరిశీలించాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేస్తే నిబంధనల ప్రకారం బాధ్యులపై క్రిమినల్ చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లను నమోదు అయిన రిజిస్ట్రేషన్ సంబంధిత క్రిమినల్ కేసుల గురించి వివరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, రిజిస్ట్రేషన్, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్-2025 పోస్టర్ ఆవిష్కరణ




జగిత్యాల టౌన్, జూన్26, ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్.ఎస్.పి.సి) 2025 పోస్టర్ను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రకాష్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలిని పేర్కొన్నారు. ఈ పోటీనిహరిత్ , ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదం తో పర్యావరణ సంరక్షణ అనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయనీ, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారనీ చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామని తెలిపారు

పోటీ ఐదు విభాగాలలో..

1. 1వ తరగతి నుండి 5వ తరగతి,
2. 6వ తరగతి నుండి 8వ తరగతి
3. 9వ తరగతి నుండి 12వ తరగతి
4. డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు
5. ఇతరులు / సాధారణ పౌరులు

పోటీలో పాల్గొనడానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదు. ఈకో మిత్ర **https://ecomitram.app/nspc/** %అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చు.

హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందనీ, మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందనీ, ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ పోటీలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీ కె రాము ,బి. సి వెల్ఫేర్ అధికారి శ్రీమతి సునీత,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మరియు జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజస్థాపనలో భాగస్వాములు కావాలి:ఎస్సై సందీప్



కొడిమ్యాల,జూన్ 26,(ప్రజాజ్యోతి):
మాధకద్రవ్య రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎస్సై సందీప్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై బుధవారం మండల కేంద్రంలో పోలీస్ శాఖ,విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,జెడ్పీ హైస్కూల్, మోడల్ స్కూల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి అంగడి బజార్ వరకు ర్యాలీని స్థానిక ఎస్సై జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, అధికారులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,పోలీస్ సిబ్బంది డ్రగ్స్ ను నిర్మూలించేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం చౌరస్తాలో జరిగిన అవగాహన సభలో ఎస్సై సందీప్,ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడారు.డ్రగ్స్ మాయలో పడి విద్యార్థులు,యువత వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మాదక ద్రవ్య రహిత సమాజ స్థాపనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

మాధకద్రవ్యాలు,మానవ అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్,పాఠశాల హెచ్ఎం విజయేంద్ర,గ్రామ కార్యదర్శి వంశీవర్ధన్,పీడీ బూట్ల రాజమల్లయ్య,యాంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులు బండ్ల భాస్కర్,ఎన్ఎస్ఎస్ డైరెక్టర్ డా.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే 29వ వార్డ్ చిత్తడే

**- ఒక వైపు మురుగునీరు... మరోవైపు నేలను తాకుతున్న విద్యుత్ తీగలు**

**- నేలను తాకుతున్న విద్యుత్ తీగలు - ప్రమాదపు అంచున వార్డు ప్రజలు.. - 29 వ వార్డు దుస్థితి**

**కోరుట్ల జూన్ 26 ప్రజాజ్యోతి ప్రతినిధి**
పట్టణ శివారు ప్రాంతాల్లో కొత్తగా అభివృద్ధి పనులు చేపడతారు అక్కడ వసతులు సరిగా లేక రవాణా వ్యవస్థ మురికుకాలువలు నిర్మాణాల దశలో ఉంటాయి కాబట్టి వర్షాకాలం చినుకు పడితే చిత్తడిగా మారిపోతుంది. అది సహజమే. కానీ పట్టణం లో ప్రతి వార్డు సమస్యల నిలయాలు. స్వచ్ఛ కోరుట్ల పేరిట ఎన్నో అవార్డులు అందుకొని కోట్ల నిధులు వచ్చిన అభివృద్ధి మాత్రం శూన్యముగానే కనిపిస్తుంది. మచ్చుకు ఈ రోజు పట్టణంలో అత్యాధునిక నిర్మాణాలు ప్రముఖులు నివసించే,పాఠశాలలు, హాస్పిటల్ లు,ఇతర వార్డులకు వెళ్లే ప్రధాన దారులు గల చిన్న వర్షం పడితే 29 వ వార్డ్ ఎలా ఉంటుందో తెలుసుకుందాం.



**ప్రమాదకరంగా విద్యుత్ తీగలు**

పట్టణంలో కొత్త బస్టాండ్ సమీపంలో రథాలపంపు ఏరియా 29 వ వార్డులో విద్యుత్ స్తంభాలకు కేబుల్ ,ఇంటర్నెట్ తీగలు కిందకు వ్రేలాడుతూ పాదచారులకు వాహన దారులకు ఇబ్బందిగా మారాయి.ఇంట్లో నుండి బయటకు రాకుండా అడ్డుగా ఈ తీగలు ఉండటం గమనార్హం.కొన్ని రోజులుగా ఈ విధంగా ప్రజలకు అసౌకర్యంగా ఉన్న వీటిని తొలగించడం లో జాప్యం ఎందుకు జరుగుతుందో విద్యుత్ అధికారులకు తెలియాలి.పోల్ చార్జీలు ఇచ్చి పుచ్చుకోవడం లో ఏమైనా అంతరాయం కలిగిందో మాకెందుకులే అనే నిర్లక్ష్యమో తెలియదుకాని వార్డు ప్రజలకు రాకపోకలు జరిపే వారికి ఇంటికి అడ్డుగా ఉన్న ఈ తీగలు తొలగించక పోవడం ఈ సమస్య గురించి ఎవరికి చెప్పాలో తెలియక సతమతమౌవుతున్నారు. కేబుల్ ఆపరేటర్ల పైన మక్కువనా ఇంటర్ నెట్ వారిపైన మక్కువనా లేక వీరివురు ఇచ్చే మామూళ్ల పైన మక్కువనా అని విద్యుత్ అధికారుల తీరుపైన వార్డు ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా పట్టణంలో ప్రతి ఏరియాలో ఇలాంటి పరిస్థితులే కనిపిస్తాయి.ఇప్పటికైనా కరంటోళ్లు గజిబిజిగా విద్యుత్ స్తంభాలకు వేలాడదీసిన తీగలు సరిచేస్తారో లేదో వేచి చూద్దాం.

**చినుకు పడితే చాలు చిత్తడి చిత్తడే**

వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణం లో బస్టాండ్ జాతీయరహదారిని ఆనుకొని ఉన్న 29వ వార్డ్ లో చిన్న వర్షానికే ప్రతి గల్లీ బురద మయం అవుతుంది.ఈ వార్డులో వర్షపు నీరు మురికినీరు నిలిచి దోమల బెడద అధికం అయింది.అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి. డ్రైనేజీలు సరిగా లేక వర్షాలు కురిస్తే ఈ రోడ్లన్నీ వాగులను తలపిస్తాయి.వర్షాలు వెలిశాఖ ఆ నీరు బురద వారం రోజులైనా నిల్వవుంటుంది.ఇలా నిల్వఉన్న నీటిలో మురిగికాలువలనీరు కలిసి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు.వీటి నుండి వచ్చే దుర్వాసన ,ఇళ్ల ముందు నిలిచిన వర్షపు మురుగునీరు నిల్వ ఉండటంలో దోమలబెడద, ఈగల బెడద అధికంగా ఏర్పడి విష జ్వరాలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ వార్డులో టీచర్స్ క్లబ్ రోడ్,జెమిని కాంప్లెక్స్ రోడ్ లో ఒక నీటి కుంటను తలపించే మురుగు నీటి నిల్వలు మనకు కనిపిస్తుంటాయి.నిత్యం రద్దీగా ఉండే అధికారుల ప్రజా ప్రతినిధుల తిరిగే 29 వ వార్డులో ఇలాంటి పరిస్థితి ఉంటే పట్టన శివారు ప్రాంతాల్లో ఉండే కాలనీల పరిస్థితి చెప్పనవసరం లేదు. ప్రజలు హాస్పిటల్ లకు స్కూల్ లకు పట్టణంలోని కూరగాయల మార్కెట్ కు ఈ వార్డు తర్వాత ఉన్న ఇతర వార్డులకు వెళ్లే ప్రధాన దారుల్లో కంపు కొట్టే వాతావరణం ఏర్పడితే స్వచ్ఛ కోరుట్ల పట్టణ ప్రణాళిక ల పేరుతో వస్తున్న నిధుల ఏమైనట్లో ఆలోచించాల్సిన విషయం. ఇది మున్సిపాలిటీయా మురికి పాలిటియా అని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**29 వార్డు సమస్య లపై పాలకులు దృష్టి పెట్టాలి**

**తోట రాజేష్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు**



డ్రైనేజీ నిర్మాణాలలో నాణ్యత లోపం ఇష్టారీతిన నిర్మించడంతో మురికికాలువల నీరు ఇళ్ల ముందు రోగాలకు కారణం ఆతున్నాయి.దోమల బెడద దుర్వాసనలతో సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. డ్రైనేజీ లపై కట్టే చిన్న కల్వర్టు రోడ్డు కంటే ఎత్తులో ఉండి మురికి వర్షపు నీరు నిల్వవుంటుంది.ఈ నిర్మాణాలు కాసుల కోసం కాకుండా ప్రజారోగ్యం పై ప్రభావం పడకుండా ఉండేలా ఉండాలి.గత మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఏళ్లగా వార్డ్ సభ్యులుగా ఉన్న వార్డు అభివృద్ధికి చేసిందేమిలేదు.వార్డ్ ప్రజల బాగోగులు పక్కకు వదిలేసి కమీషన్ల కోసం పని చేశారు. వార్డు మురికి కూపాలుగా మారిన పట్టించుకోలేదు అధికారాన్ని వ్యాపారంగా చూశారు తప్ప ప్రజావాసరాలను పట్టించుకోలేదు.సీసీ రోడ్ల డ్రైనేజీలు నిర్మించిన కొంత కాలనికే పెచ్చులుడిపోయాయి. విద్యుత్ స్తంభాల తీగలు పాదచారులకు తగిలి ప్రమాదాల సంకేతాలుగా దర్శనమిస్తున్నాయి. అధికారులు ఇప్పుడైనా కళ్ళు తెరిచి తీగలు సరిచేసి, మురికి నీరు నిల్వవుండకుండా ప్రత్యేమ్నాయము చూడాలి.

## విధి నిర్వహణ లో అసిస్టెంట్ లైన్మెన్ కు కరెంట్ షాక్

**హసన్ పర్తి, జూన్-26(ప్రజాజ్యోతి):**హసన్ పర్తి మండలం జయగిరి సబ్ స్టేషన్ పరిధిలో గల అనంతసాగర్ కెనాల్ క్రింద రెండో ట్రాన్స్ ఫారం మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు అసిస్టెంట్ లైన్మెన్ బొల్లోజు చంద్ర మూర్తి కరెంట్ షాక్ గురయ్యాడు.స్థానికులు ట్రాన్స్ ఫారం పై నుండి కిందకు దించి 108 అంబులెన్సు కు ఫోన్ చేయడంతో అక్కడికి చేరుకున్న 108 అంబులెన్సు సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విద్యాసాగర్, పైలెట్ రాజు సహాయంతో ప్రథమ చికిత్స అందిస్తూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.



## వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**పాలకుర్తి జూన్ 26/ ప్రజా జ్యోతి/**
నియోజకవర్గంలోని వ్యవసాయ అధికారుల సమీక్ష సమావేశం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, తొర్రూరు, పెద్దవంగర, రాయపర్తి, మండలాల వ్యవసాయ శాఖఅధికారుల తో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం లోని వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సమస్యల ధరల,విత్తనాలు, ఎరువుల సరఫరా వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నరు.వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామానికి, ప్రతి రైతుకు అందుబాటులో ఉండాలని విత్తనాలు, ఎరువులు దొరకడం ఆలస్యం అయితే, సీజన్ పూర్తిగా దెబ్బ తింటుందన్నారు. మీరు వ్యవహరిస్తున్న ప్రతి అంశంలో సమయపాలన చాలా ముఖ్యమని, అధికారుల భాగస్వామ్యంతోనే రైతుల ఆకాంక్షలు నెరవేర్చలన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో జరిమానా, జైలుశిక్ష

**వరంగల్ సిటీ, జూన్26(ప్రజాజ్యోతి):**వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన పలువురికి జరిమానా మరియు జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సిఐ కె రామకృష్ణ గురువారం తెలిపారు. 19 మంది వ్యక్తులను న్యాయమూర్తి అబ్బోజు వెంకటేశం ఎదుట హాజరు పరచగా రాజస్థాన్ కు చెందిన రాజు(35) అనే వ్యక్తికి 10 రోజుల జైలు శిక్ష పడగా హుజురాబాద్ సబ్ జైలుకు పంపినట్లు పేర్కొన్నారు. మిగతా 18 మంది వ్యక్తులకు రూ. 26,200ల జరిమానా విధించారు. మరియు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులను కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి రూ.1000ల జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ కే రామకృష్ణ తెలిపారు.



## జర్నలిస్ట్ పై దాడి చేయడం దుర్మార్గమైన చర్య

**గణపురం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు**

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 26**:ములుగు నియోజకవర్గం పరిధిలో తాడ్వాయిలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో అక్రమా%శీ%గా పైసల్ వసూలు చేస్తున్నట్టు ఆధారాలతో వార్తను ప్రచురించిన రిపోర్ట్ పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం దుర్మార్గం అని గణపురం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు అన్నారు సమాజంలో బాధ్యతయుతంగా ప్రజల పక్షనా నిరంతరంగా పనిచేస్తున్న పత్రిక విలేకరులపై దాడి చేయడం సరికాయింది కాదని అన్నారు దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వంనికి ప్రజలకు వరదిగా వున్నా జర్నలిజంపై బాధ్యత యూతంగా ఉండాలని కొరారు.

